క్లుప్తంగా

చెరుకూరు అడవిలో మంటలు



వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు గ్రామం సమీప అడవిలో శనివారం మంటలు చెలరేగాయి. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ, బేస్ క్యాంపు సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

గంజాయి పట్టివేత!

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం తాటిచెట్ల వద్ద స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించినట్లు సమాచారం. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా, పట్టుబడిన మండలానికి చెందిన వ్యక్తి అని ప్రచారం జరుగుతుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నేటి నుంచి వసంత నవరాత్రి ఉత్సవాలు

రేగొండ: కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని నవదుర్గ ఆలయంలో నేటి(ఆదివారం) నుంచి వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సూదనబోయిన ఓంప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉగాది మహా పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారు లలిత త్రిపురసుందరి అవతారంలో కనిపించనున్నట్లు తెలిపారు. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి కుంకుమార్చన, లలిత సహస్రనామా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. నవరాత్రుల్లో చివరి రోజు హోమం, మహాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

బ్రాండెడ్ మద్యం అమ్మడం లేదని ఫిర్యాదు

కాటారం: కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మద్యం దుకాణాల్లో బ్రాండెడ్ మద్యం అమ్మడం లేదని మండల కేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాబు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. వైన్స్‌షాప్ నిర్వాహకులు బ్రాండెండ్ మద్యం బెల్టుషాపులకు తరలిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

నియామకం

చిట్యాల: కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన మురహరి తిరుపతిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వీసం భరత్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ రావు తెలిపారు. ఈ మేరకు శనివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, ఆరెపల్లి సమ్మయ్య, దూదిపాల తిరుపతిరెడ్డి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

టేకుమట్ల: మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఓబీసీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ ఓరంగంటి శేఖర్, మాజీ సర్పంచ్ సధాకర్ తల్లి భూలోకమ్మ శనివారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సంగి రవి పరామర్శించారు. వారి వెంట బండపల్లి మాజీ సర్పంచ్ నామని రాజేందర్, దొంతుల శ్రీనివాస్, కోరె చందు, మాడుగుల ప్రకాశ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

నిందితులను శిక్షించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: ఏపీలోని రాజబమండ్రిలో పాస్టర్ ప్రవీన్ పగడాల మృతిపై వెంటనే విచారణ చేపట్టి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు సంపత్‌పాల్ డిమాండ్ చేశారు. శనివారం ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవులు సంతాపం వ్యక్తం చేశారు. కార్యదర్శి తిమోతి రాజు, ట్రెజరర్ కిషోర్, చీఫ్ అడ్వైయిజర్లు సత్యానందం, ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

నేడు కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభం

కాటారం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను నేడు (ఆదివారం) రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నారు. నేర నియంత్రణలో భాగంగా కాటారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రానికి సాటిగా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూం కొనసాగనుంది. భారీ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం కోసం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ నాగార్జునరావు, ఎస్సై మ్యాక అభినవ్ ఎంతగానో కృషి చేశారు.

అంత్యక్రియలకు ఇక్కట్లు



విద్యుత్ సౌకర్యం లేని వీరభద్రవరం వైకుంఠధామం



వెంకటాపురంలో నిరుపయోగంగా ఉన్న స్నానపు గదులు

- శ్మశాన వాటికలో సౌకర్యాలు కరువు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

వెంకటాపురం(కె): అఖరి మజిలి సజావుగా సాగాలని గత ప్రభుత్వం మండలంలోని 18 పంచాయతీల్లో వైకుంఠధామాలను నిర్మించింది. కాని సరైన సౌకర్యాలు కల్పించకపోండంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు దూరంగా ఉండడంతో అధికారులు విద్యుత్ లైన్లు లాగి విద్యుత్ కనక్షన్లు ఇవ్వలేదు. దీంతో విద్యుత్ సౌకర్యం లేక చికట్లోనే అంత్యక్రియలు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్లు బోరు లేకపోవడం ఉన్న బోర్లు కూడా పనిచేయని పరిస్థితి. స్నానాలు చేసేందుకు గదులు, మరుగుదొడ్లు నిర్మించిన నీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. చాలా చోట్ల ట్యాంకర్‌లో నీరు తెచ్చుకుని స్నానాలు చేస్తున్నారు. పలు చోట్ల వాగులు, పంపులు, వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి స్నానాలు చేయాల్సి వస్తుంది. ఇప్పటికైన అధికారులు దృష్టి సారించి అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకో వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిధులు లేవు



శ్మశాన వాటికల్లో విద్యుత్ సరఫరా చేయటానికి పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టాల్సి వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో నిధులు లేక పంచాయతీలను నెట్టుకురావటం కష్టంగా మారింది. అనుకున్న స్థాయిలో విడుదల కావాల్సిన నిధులు పంచాయతీలకు అందటం లేదు.

– రాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ

వ్యాధులపై అప్రమత్తత అవసరం

- వైద్యాధికారి స్నేహారెడ్డి



సర్వే చేస్తున్న వైద్యసిబ్బంది

వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యాధికారి స్నేహారెడ్డి అన్నారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చొక్కాల, వెంగళరావు పేట, సూరవీడు, నూగూరు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఇంటింటికీ సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అశీష్, వినయ్, డీపీఎంఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్లను ఆదుకోవాలి

టేకుమట్ల: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆదుకోవాలని శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాల్‌కి రూ.300బోనస్‌తో పాటు, రూ.5000 వేతనాన్ని అందించాలన్నారు. గోదాం నుంచి రేషన్ షాప్‌కు వచ్చే బియ్యంలో ఎలాంటి తరుగు లేకుండా పంపిణీ చేయాలన్నారు. అరకొర కమీషన్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తోట పద్మ, ఆనందపు లావణ్య, సుంకర ప్రసన్నరాణి, నన్నపు శంకరమ్మ, నాగుల స్వరూప, వంగ సరిత, కాసర్ల సరళ, గురిజాల సుజాత, రవి, జంగిపెల్లి శారద, ఆకునూరి ఓదెలు, శేశాద్రి, తదితరులు ఉన్నారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

మల్హర్: నీటిని సంరక్షించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, వాటర్ షెడ్ ప్రాజెక్టు అధికారి (పీఓ) శ్రీకాంత్ అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన వాటర్ షెడ్ యాత్రలో భాగంగా మండలంలోని అడ్వాలపల్లి, పెద్దతుండ్ల గ్రామాల్లో శనివారం అవగాహన యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే తరాల వారికి సురక్షిత మంచినీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మొక్కలు నాటి, ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి నీటిని ఇంకించే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు.

పాఠశాలల్లో ఉగాది వేడుకలు



ములుగు: ఉగాది పచ్చడి తయారుచేస్తున్న ఉపాధ్యాయులు



గోవిందరావుపేటలో..

ములుగు: జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ములుగు మండల కేంద్రంలోని సాధన హైస్కూల్‌లో కరెస్పాండెంట్ దుగ్గిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు సాంప్రదాయ దస్తులతో హాజరయ్యారు. అల్లాహ్ ప్రార్థన, ఉగాది పచ్చడిని కలగలిపి ఉత్సాహంగా గడిపారు. మల్లంపల్లి మండలకేంద్రంలోని భవాని విద్యానికేతన్ హైస్కూల్‌లో ఉగాదితో పాటు ఓపెన్‌హౌజ్, గ్రాడ్యుయేషన్‌డేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్సై శ్రీనివాస్ తో పాటు మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రసంశ పత్రాలను అందించారు.

గోవిందరావుపేట: మండల పరిధిలోని దుంపెల్లిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాయప్ప విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అదికారి గొంది దివాకర్ హాజరయ్యారు. ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులతో కలిసి సేవించారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌హెచ్‌ఎం ఎం శ్రీరాములు, ఏ రవీందర్, జితేందర్, గణేశ్, లక్ష్మీనారాయణ, హసీనా, సుప్రజ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

- బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్



రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): వెంకటాపురం(కె), వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో బాండ్ మొక్కజొన్న సాగుచేసి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉండి వారి పక్షాన పోరాటం చేస్తుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ కల్యాణ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో బాండ్ మొక్కజొన్న పంట సాగుచేసి నష్టం రాగా ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాలను ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 53రోజులుగా ఆదివాసీ సంఘాలు రైతులు నష్టపోయారని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. మూడు మండలాల్లో సుమారుగా 400మంది రైతులు నకిలీ విత్తనాలతో పంటలు నష్టపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు ఇచ్చిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.2లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతుల కుటుంబాలకు రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనాథ్, గిరిజన మోర్చా జనరల్ సెక్రటరీ సురేందర్, గుగులోత్ స్వరూప, జిల్లా నాయకులు అటూరి రఘురామ్, పట్టా బుచ్చయ్య, బోల్లే సునీల్, మండల అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ బలోపేతానికి కృషి

- చైర్మన్ శాంతకుమార్



మాట్లాడుతున్న చైర్మన్ శాంతకుమార్

కాటారం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. మహాముత్తారం పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం శనివారం కార్యాలయంలో నిర్వహించారు. సంఘానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, రుణాల మంజూరు, రికవరీ తదితర వివరాలను సీఈఓ శ్రీధర్ సమావేశంలో చదివి వినిపించారు. పలు అంశాలపై పాలకవర్గం, రైతులు చర్చించారు. బోర్లగూడెంలో పీఏసీఎస్ బ్రాంచ్ ఏర్పాటు, గ్యాస్ గోదాం, ఫర్టిలైజర్ దుకాణం ఏర్పాటుపై సమావేశంలో తీర్మానం చేశారు. సంఘంలో రుణం పొందిన వారు తిరిగి రుణాలు సకాలంలో చెల్లించాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు లింగమల్ల చిన్నరాజయ్య, కంపె రాజయ్య, తూటి భాస్కర్‌రెడ్డి, మల్లక్క, సుజాత, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రసాభాసగా పెసా గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామ పంచాయతీ కార్యాయలంలో శనివారం ఇసుక రీచ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పెసా గ్రామ సభ రసాభాసగా సాగింది. పంచాయతీ కార్యాయలంలో మండల అధికారులు ఇసుక రీచ్ నిర్వహణ కోసం గ్రామసభను నిర్వహించారు. కాగా గ్రామంలో శ్రీ ఆంజనేయం, కనక దుర్గ, ముత్యాలమ్మ మూడు సొసైటీలు ఉన్నాయి. శ్రీ ఆంజనేయం సొసైటీకి మాత్రమే అర్హత ఉందని అధికారులు గ్రామ సభ నిర్వహిస్తుండగా కనకదుర్గ, ముత్యాలమ్మ సొసైటీ సభ్యులు తాముకూడా సభ్యలను పూర్తి స్థాయిలో తీసుకు వస్తామని మూడు రోజులు సమయం కావాని అధికారులను కోరారు. దీంతో ఉదయం అధికారులు గ్రామ సభను వాయిదా వేసి మధ్యాహ్నం తిరిగి నిర్వహిస్తుండగా కనక దుర్గ సొసైటీ సభ్యులు, శ్రీ ఆంజనేయం సొసైటీ సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని బందోబస్తు నిర్వహించారు. దీంతో అర్హత ఉన్న సొసైటీ సభ్యలను గ్రామసభలోకి అనుమతించడంతో మిగిలిన సొసైటీల వారు ఆందోళనకు దిగారు. అధికారులు పోలీసు పహారా నడుమ గ్రామసభను న్విహించారు.

ఇసుక క్వారీ నిర్వహణకు ఆమోదం



చేతులు ఎత్తి ఆమోదం తెలుపుతున్న సొసైటీ సభ్యులు



మాట్లాడుతున్న కొమురం ప్రభాకర్

మంగపేట: మండలంలోని మల్లూరులో శ్రీ సమ్మక్క-సారక్క, చుంచుపల్లిలో చెంచులక్ష్మి ఎస్టీ గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కోఆపరేటీవ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇసుక క్వారీ నిర్వహణ కొనసాగించేందుకు ఆయా గ్రామాల్లో వేర్వేరుగా శనివారం నిర్వహించిన పెసా గ్రామ సభలో సొసైటీ సభ్యులు ఆమోదం తెలిపారు. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం, చుంచుపల్లిలో అర్హత కలిగిన సొసైటీని గుర్తించేందుకు మల్లూరు పంచాయతీ ప్రత్యేకధికారి, అంగన్‌డీ సూపర్ వైజర్ తెల్లం విజయలక్ష్మి, చుంచుపల్లి స్పెషలాఫీసర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ యాకన్న, ఏఈఓ భావన అధ్యక్షతన పెసా గ్రామ సభను శనివారం నిర్వహించారు. గ్రామ సభకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. పెసా నిబంధనల ప్రకారం సొసైటీని గుర్తిస్తూ మెజారిటీ సభ్యుల తీర్మానం, రెండు గ్రామ సభల నివేదకను ఉన్నతాధికారులకు అందజేస్తామని ప్రభాకర్ తెలిపారు. గ్రామసభ సందర్భంగా ఎలాంటి ఆందోళనలు చోటుచేసుకొకుండా ఉండేందుకు ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్సైలు బొంకూరి మహేష్, లంకదాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ బద్రూనాయక్, ఎంపీఓ మమత, పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శి రూప్‌సింగ్ పెసా కోఆర్డినేటర్ తాటి విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'లొసుగులను తేల్చాలి'

మంగపేట: మండలంలోని కమలాపురం బిల్టు ఫ్యాక్టరీ లాభాలతో యజమాన్యం జనగామ జిల్లా రఘునాథపాలెంలో కొనుగోలు చేసిన 64 ఎకరాల భూమికి సంబంధించిన లొసుగులను వెంటనే తేల్చాలని జేఏసీ నాయకులు గేట్ మీటింగ్ పెట్టి నిగ్గు తేల్చాలని కార్మికులు గుటగట్టు విజయరావు, కాట ఆనందరావు శనివారం ఒక ప్రకటనలో అధికారులను డిమాండ్ చేశారు. కార్మికుల రెక్కల కష్టంతో బిల్టు ఫ్యాక్టరీ లాభాలలో నడుస్తున్న క్రమంలో యజమాన్యం భూములను కొనుగోలు చేసిందని తెలిపారు. కర్మాగారం మూతపడిన అనంతరం జేఏసీ నాయకులతో యజమాన్యం కుమ్మక్కై కార్మికులకు తెలియకుండా ఆయా భూములను అమ్ముకున్నారిని ఆరోపించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరిస్తా..



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయానికి, విగ్రహ ప్రతిష్ఠకు సహకరిస్తానని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పర్యటనలో భాగంగా ఏప్రిల్ 16న జరిగే అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరవుతనని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రఘు, దేవేందర్, ఆలయ కమిటీ నాయకులు గౌరిశంకర్, అల్లి శ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్, బోడ సత్యం, పర్వతాల లాలలయ్య, కూనూరు అశోక్ అర్జున్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల పరిధిలోని కొడిశాల లింగాల మధ్య నిలిపేసిన 7కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. రోడ్డుపై కంకర పోసి బీటీ వేయకుండా వదిలేసిన రోడ్డు పనులను గ్రామస్తులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గతేడాది పస్రా నుంచి లింగాల వరకు 27కిలోమీటర్లు రోడ్డు నిర్మించాల్సి ఉండగా 20కిలోమీటర్లు మాత్రమే పనులు పూర్తి చేశారని తెలిపారు. మిగితా 7కిలోమీటర్ల రోడ్డుపై కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పూర్తి చేసిన రోడ్డు పనులకు డబ్బులు రాకపోవడంతో 7కిలోమీటర్ల పనులు నిలిపివేశామని చెబుతున్నాడని వివరించారు. అదే విధంగా లింగాలలోని డబుల్ బెడ్‌రూం కాలనీలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాలపై జిల్లా అధికారులు స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ప్రభాకర్, పాయం నారాయణ, పెనక ఉపేంద్ర, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

టేకుమట్ల: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ విజయలక్ష్మి, ఏఎస్సై దాట్ల కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని గర్మిళ్లపల్లిలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ పృద్విరాజ్, గ్రామస్తులు ఉన్నారు.